క్లుప్తంగా

కొనసాగుతున్న రిలే దీక్షలు



బోధన్: బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటించాలని బార్ అసోసియేషన్ అధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 41వ రోజు కొనసాగాయి. దీక్షల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగారెడ్డి, న్యాయవాదులు శంకర్, రాహుల్ కూర్చున్నారు. విద్యార్థి జేఏసీ ప్రతినిధి శివకుమార్, న్యాయవాదులు హన్మంతరావు, అడ్లూరి శ్రీనివాస్, కోటేశ్వర్‌రావు, లక్ష్మి నారాయణలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఓ బాధిత కుటుంబానికి శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కును బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పండిత్‌ప్రేమ్ అందజేశారు. కౌన్సిలర్లు బంగారి ప్రసాద్, ఫయాజ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, సుంకరి రవి, నాయకులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యకు నిధులు కేటాయించండి



ఆర్మూర్‌టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లలో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ ఆర్మూర్ డివిజన్ నాయకుడు సుభోద్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు విద్యారంగం పట్ల చిన్నచూపు చూస్తుందని పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళిత వైద్యుడిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



రుద్రూర్/కోటగిరి/వర్ని : బాన్సువాడ ఆస్పత్రిలో ఎంతో కాలంగా మెరుగైన సేవలు అందిస్తున్న శ్రీనివాస్ ప్రసాద్‌పై బీజేపీ నేత మల్యాద్రి రెడ్డి అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం రుద్రూర్, కోటగిరి, వర్ని సహా పలు మండలాల్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో మాల్యాద్రి రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యాలు చేయడాన్ని ఖండించారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య నమస్కారాల పోటీలు



రుద్రూర్: మండల కేంద్రంలో రథసప్తమి పురస్కరించుకుని పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో శనివారం సూర్య నమస్కారాల పోటీ నిర్వహించారు.అంతకుముందు యజ్ఞం నిర్వహించారు. సూర్య నమస్కారాల సాధన, ఉపయోగాలపై అవగాహన కల్పించారు. అనంతరం యువకులకు 108 సూర్య నమస్కారాల పోటీ ఏర్పాటు చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో సమితి ప్రతినిధులు విశ్వనాథ మహాజన్, రుద్రూర్ అధ్యక్షుడు పొట్టి శ్రీనివాస్, లలేందర్, సతీష్, ప్రకాష్, సాయిలు, బాలరాజ్ పాల్గొన్నారు.

రేపు వర్నిలో సామాజిక తనిఖీ

వర్ని: మండల కేంద్రంలో ఈనెల 30న ఉపాధి హామీ సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు వర్ని ఎంపీడీవో బషీరుద్దీన్ వెల్లడించారు. 2019 నుంచి 2022 వరకు ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీని అధికారులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శిలు, ఉపాధి హామీ సిబ్బంది హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సూర్యప్రభ వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేశారు. ఆలయ ధర్మకర్త నర్సింహారెడ్డి, సర్పంచి సాయిరెడ్డి, ఎంపీటీసీ రాములు, ప్రతినిధులు, గ్రామస్తులు, రవీందర్ యాదవ్, గంగారెడ్డి, లక్ష్మీ, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర తిరుపతి క్షేత్రంలో..

నిజామాబాద్ సిటీ: నగరంలోని గంగాస్థాన్ ఫేజ్-2 ఉత్తర తిరుపతి క్షేత్రంలో శనివారం రథసప్తమి సందర్భంగా ఉదయం సూర్యనారాయణ స్వామి వారికి క్షీరభిషేకం, అర్చన నిర్వహించారు. అనంతరం స్వామివారికి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు స్వామివారికి చెరుకు గడతో పాయసం తయారీ చేసి సమర్పించారు.

చక్రంగుడిలో...

నిజామాబాద్ సిటీ: నగరంలోని బ్రహ్మపురి చక్రంగుడిలో రథసప్తమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సూర్యప్రభ వాహనం, శేష వాహనం, హనుమాన్ వాహనం, గజ వాహనం, అశ్వవాహనం, గరుడ వాహనం, చంద్రప్రభ వాహనంపై స్వామి వారిని ఊరేగించారు.



ఉత్తర తిరుపతి క్షేత్రంలో స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

జెండా బాలాజీ ఆలయంలో ...

నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించిన రథంపై వేంకటేశ్వర స్వామి, భూదేవి, శ్రీదేవి సమేత ఉత్సవ మూర్తులను మేళతాళాలతో ఆలయం నుంచి గోల్‌హనుమాన్ వరకు ఊరేగించారు. అనంతరం తిరిగి జెండా బాలాజీ ఆలయం వరకు భక్తులు రథాన్ని లాగారు.

గన్నారం నవనాథ సిద్ధులగుట్టలో..

ఇందల్వాయి: మండలంలోని గన్నారం గ్రామంలో గల నవనాథ్ సిద్ధులగుట్టపై శనివారం శివాలయ వార్షికోత్సవాలను వీడీసీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం, హోమం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ లత, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చెలివేరి దాసు, వీడీసీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



చక్రం గుడిలో..



ఇందూరు తిరుమలలో స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు



గన్నారంలోని సిద్ధులగుట్ట ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నగరంలో ముందస్తు అరెస్టులు



ప్రజాపంథా నేత ప్రభాకర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు



పోలీస్‌స్టేషన్‌లో పీడీఎస్‌యూ నేతలు

ఖలీల్‌వాడి: నిజామాబాద్ నగరంలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా పలు విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీల నేతలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. సీపీఐఎంఎల్ ప్రజాపంథా, ఐఎఫ్‌టీయూ, పీడీఎస్‌యూ, ఏబీవీపీ, కాంగ్రెస్, బీజేపీ నేతలను ముందస్తుగా అరెస్ట్ చేసి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. మంత్రి పర్యటన ముగిసిన తర్వాత నేతలను పోలీసులు వదిలేసినట్లు సమాచారం.



ఐఎఫ్‌టీయూ నేత సుధాకర్..

పాఠశాలకు కంప్యూటర్ అందజేత



ధర్పల్లి: మండలంలోని రేకుల్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గడ్కోల్ గ్రామస్తుడైన ఆర్మూర్ సుకేష్‌రెడ్డి కంప్యూటర్‌ను విరాళంగా అందజేశారు. ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య, దుబ్బాక హైస్కూల్ హెచ్ఎం గంగసావిత్రి, అర్జున్, శ్రీనివాస్‌రెడ్డి, స్వాతి పాల్గొన్నారు.

అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలి

తెయూ(డిచ్‌పల్లి): పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారని, వెంటనే వారిని విడుదల చేయాలని తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ ఉపాధ్యక్షుడు గౌని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈమేరకు తెయూ న్యూబాయ్స్ హాస్టల్ వద్ద శనివారం పీడీఎస్‌యూ నాయకులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా గౌని ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలో మంత్రి కేటీఆర్‌ను అడ్డుకుంటారని అక్రమంగా అరెస్ట్ చేసిన విద్యార్థి నాయకులను వెంటనే విడుదల చేయాలన్నారు.

త్వరలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని, తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి రూ.200 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు సాయిరాం, శ్రీకాంత్, రాజు. సచిన్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

ఛత్రపతి శివాజీ జీవితం ఆదర్శనీయం



రుద్రూర్: ఛత్రపతి శివాజీ జీవితం ఆదర్శనీయమని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని రాణంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని శనివారం ఆయన మల్లారం పిట్ల కృష్ణ మహరాజ్‌తో కలిసి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి ఎంతో గొప్పదని అన్నారు. శివాజీ ఆదర్శ పరిపాలన చేశారని అన్నారు. ఇటీవల శివాజీ వారసుడు సంభాజీ సీఎం కేసీఆర్‌ను కలిశారని, శివాజీ ఆశయాలను కొనసాగిస్తామన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అక్కపల్లి సుజాత నాగేందర్, జెడ్పీటీసీ నరోజి గంగారాం, సర్పంచ్ రోజాలక్ష్మణ్, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, పత్తి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రుద్రూర్: మండలంలోని అంబం(ఆర్) మోడల్ స్కూల్‌లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం, 7నుంచి 10వ తరగతిలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆలూరి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు అర్హత పరీక్ష కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



రాస్తారోకో చేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు

వర్ని: తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన(ఎండీఎం) ఏజెన్సీ కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి మాట్లాడుతూ.. అసెంబ్లీలో కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే హామీలను అమలు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నన్నేసాబ్, మండల ఏజెన్సీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

షెటర్ల ప్రారంభం..



ఆర్మూర్‌టౌన్ : ఆలూర్ మండల కేంద్రంలో ఆలూరి గంగారెడ్డి జ్ఞాపకార్థం ఆమె కూతురు విజయభారతి-అరవింద్ సుమారు రూ. 12లక్షల నిధులతో 8షెటర్స్‌లను నిర్మించారు. శనివారం వారు షెటర్లను ప్రారంభించారు. వీడీసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

'విద్యానికేతన్ స్కూల్ డే'

ఆర్మూర్‌టౌన్: మండలంలోని అంకాపూర్‌లోగల భార్గవి విద్యానికేతన్ హైస్కూల్‌లో శనివారం స్కూల్ డే నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితిలో స్థిరపడాలన్నారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకన్నాయి. డైరెక్టర్ గోపికృష్ణ, వాసు, హారిక, సుస్మిత, విద్యార్థులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ



నవీపేట: మండల కేంద్రానికి చెందిన వాస్తు పండితులు నాంపల్లి గోపాలస్వామి ఈనెల 27న అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు శనివారం పరామర్శించారు. నాయకులు బీడీ దాస్, సాయి బాబాగౌడ్, మండల నాయకులు తెడ్డు పోశెట్టి, ముస్తాక్ తదితరులు ఉన్నారు.

నిరుపేద మృతుడి అంత్యక్రియలకు చేయూత



కోటగిరి: మండల కేంద్రంలోని పోచారం కాలనీలో నివసించే ముఖేడ్ రాములు దామర చెరువులో ప్రమాదవశాత్తు మునిగి మరణించాడు. అతడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబానికి శనివారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు వల్లేపల్లి శ్రీనివాస్ రూ.5వేలు అందజేశారు. అలాగే డబుల్‌బెడ్‌రూం ఇల్లు, పిల్లల చదువుల కోసం అండగా ఉంటామని హామీనిచ్చారు. మాజీ సర్పంచ్ హంగర్గా స్వరూప తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే మా ప్రధాన ఎజెండా

- ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

మోపాల్(నిజామాబాద్‌రూరల్): అభివృద్ధే ప్రధాన ఎజెండాగా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. నగర శివారులోని ఆయన నివాసంలో శనివారం ధర్పల్లి మండలంలోని రామడుగుకు చెందిన పలువురు బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. రామడుగు అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషిచేస్తానని హామీనిచ్చారు. సొసైటీ డైరెక్టర్ చిన్న గంగారెడ్డి, రమేష్‌రెడ్డి, జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

పాడి రైతులకు విజయ డెయిరీ ప్రోత్సాహకం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): విజయ డెయిరీలో పాలు విక్రయించే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని, పాడితో అధిక లాభాలు సాధించవచ్చని విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ నందకుమారి పేర్కొన్నారు. మండలంలోని చిన్నాపూర్‌లో శనివారం విజయ డెయిరీ, పశుసంవర్థకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా 37 పశువులకు చికిత్సలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం నందకుమారి మాట్లాడుతూ.. విజయ డెయిరీలో పాలు విక్రయించిన పాడి రైతులకు లీటరుకు రూ.4 ప్రోత్సాహకంగా అందిస్తోందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విజయ డెయిరీ కార్యక్రమాలను వివరించారు. సర్పంచ్ లాస్య మోహన్, విజయ డెయిరీ మేనేజర్ రమేష్, పశువైద్య సిబ్బంది జావిద్, రజనీకాంత్, గంగాధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



పాడి రైతులకు మందులు పంపిణీ చేస్తున్న విజయ డెయిరీ అధికారులు

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

డిచ్‌పల్లి: విద్యార్థులు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి (హెచ్ఈవో) శంకర్ సూచించారు. మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి బీసీ బాలికల వసతి గృహంలో శనివారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. విద్యార్థులు సరైన విటమిన్లు, ప్రోటీన్లు గల పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సాధారణ వ్యాధులకు మందులు అందజేశారు. వార్డెన్ రాధిక, ఆరోగ్య కార్యకర్త శైలజ ఆశా కార్యకర్తలు అరుణ, లక్ష్మీ, వనిత, సరిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారంపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న హెచ్ఈవో శంకర్

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ జిల్లా పర్యటన సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్‌ను ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గౌతంకుమర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి సంఘం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడమంటే ప్రభుత్వం భయపడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు విఘ్నేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,150	వెండి (కిలో)	71,000
22 క్యారెట్స్	53,600		

\- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	40
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	30	50
బీర్నీసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	35	50	గోబిపువ్వు	15	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	40	60			

\- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1-పఠాన్ (హిందీ)-10.35,1.30,4.20 7.15,10.10

స్క్రీన్-2- వాల్తేరు వీరయ్య -10.20 వీరసింహారెడ్డి -1.20,4.30,10.30

స్క్రీన్-3- వాల్తేరు వీరయ్య -1.30,4.30,7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 -పఠాన్ - (హిందీ),9.30,12.45 4.00,7.15,10.30

స్క్రీన్-2 పఠాన్-(హిందీ)-10.00,1.15 7.45,11.00 -పఠాన్-(తెలుగు).4.30

స్క్రీన్-3- వాల్తేరు వీరయ్య -10.15,1.35 7.20,10.40 -వాలెంటైన్స్ నైట్-(తెలుగు)-4.55

స్క్రీన్-4- హంట్-(తెలుగు),10.15,10.50 మల్లికాపురం(తెలుగు),1.15 వీరసింహారెడ్డి,3.50 వారసుడు,7.20

దేవి	వీరసింహారెడ్డి
నటరాజ్	పఠాన్(హిందీ)
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	ధమాకా
విజయ్	పఠాన్ (తెలుగు)